సజావుగా రామన్నపేట ప్రెస్ క్లబ్ ఎన్నికలు

- అధ్యక్షులుగా లవణం ఉపేందర్
  - ప్రధాన కార్యదర్శి గా బత్తుల గణేష్

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్) :

రామన్నపేట ప్రెస్ క్లబ్ సమావేశం రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం లో గౌరవ అధ్యక్షులు తెలుసూరి మల్లేశం(కిరణాలు) అధ్యక్షతన నిర్వహించగా ఇట్టి సమావేశం అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ లహాదారులు రుద్రాల శ్రీరాములు (దిశ)లవణం చంద్రశేఖర్,కొండ మల్లేశం గౌడ్ (సుదినం) నూతన రామన్నపేట ప్రెస్ క్లబ్ సమావేశం రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం లో గౌరవ అధ్యక్షులు తెలుసూరి మల్లేశం(కిరణాలు) అధ్యక్షతన నిర్వహించగా ఇట్టి సమావేశం అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులు రుద్రాల శ్రీరాములు (దిశ)లవణం చంద్రశేఖర్,కొండ మల్లేశం గౌడ్ (సుదినం) నూతన రామన్నపేట ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా లవణం ఉపేందర్ (ప్రజా జ్యోతి), ప్రధాన కార్యదర్శిగా బతుల గణేష్ (తీన్మార్), ఉపాధ్యక్షుడి గా జినుకల శ్రీనివాస్ (తెలంగాణ కేసరి), సహాయ కార్యదర్శిగా మద్దెగళ్ళ నర్సింహా (జనం సాక్షి), కోశాధికారి గా ముత్యాల రమేష్ (అక్షిత), కమిటీ సభ్యులుగా నాగటి యాదయ్య (నమస్తే), నడిగోటి నాగేష్ (ప్రజా జ్యోతి), రాజు తదితరులను ఏకగ్రీవంగా క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి లవణం ఉపేందర్, బత్తుల గణేష్ లు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఇట్టి బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కమిటీ అభివృద్ధికి తోడ్పడతమాని ఈ సందర్భంగా అన్నారు.

ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తి బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు

హన్మకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్) :

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు దివంగత మాజీ ప్రధాని, తెలుగుజాతి ముద్దుబిడ్డ కీ దివంగత పీవీ నరసింహారావు జయంతి వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు. పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశానిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థికవేత్త, బహుభాషా కోవిదుడని, ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచ్చాడని, దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి అని ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్.సి. డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా ఐఎన్ టి యు సి చైర్మన్ కూర వెంకట్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌటం రవీందర్, నల్ల సత్యనారాయణ, దేశిని ఐలయ్య, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, వంశీ, బొంత సారంగం, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ జాఫర్, తక్కలపల్లి మనోహర్, కొండ నాగరాజు, బంక సతీష్ యాదవ్, వల్లపు రమేష్, దోపతి రవి, కనుకుంట్ల కృష్ణ, బండారి మురళి, తడక సుమన్, కంచరకుంట చిన్న, తదితరులు పాల్గొన్నారు.

పాల కేంద్రం ఎలక్షన్‌లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల హవా

గుండాల, జూన్ 28(తీన్మార్ న్యూస్):

గుండాల మండల పరిధిలోని నల్గొండ రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన పాల ఉత్పత్తిదారుల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన,అభ్యర్థులు ఘనంగా విజయం సాధించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో 10 డైరెక్టర్లకు గాను తొమ్మిది డైరెక్టర్లు సుద్దాలలో 10 డైరెక్టర్లకు 10 డైరెక్టర్లు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. బ్రాహ్మణపల్లి పాల సంఘం చైర్మన్ గా రమేష్ సుద్దాల పాల సంఘం చైర్మన్ గా బండ మల్లేష్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో ఇరువురు చైర్మన్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీద పండరి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ బండారి సంధ్య శ్రీనివాస్, నాయకులు నగేష్ బిక్షం, మహోదయ వేణు, రమేష్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

యువత చదువుతో పాటు రాజకీయంలో కూడా ముందంజలో ఉండాలి

- రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటేషన్ ను విజయవంతం చేయడి
- మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు

మంగపేట, జూన్ 28 (తీన్మార్ న్యూస్):

మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత్మకంగా నిర్వహించబోయే రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ వరుసగా జులై 1,2,3, వ తేదీల్లో జరుగుతుంది. అందులో బహుమతి లు స్కూటీ, ల్యాబ్ ట్యాబు, ఐ ఫోన్, పవర్ బ్యాంక్, స్మాట్ ఫోన్, స్మాట్ వాచ్,హార్డ్ డ్రైవ్, ఇయర్ ఫోన్ లు, యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని పలు బహుమతిలు గెల్చుకొని కార్యక్రమన్ని విజయవంతం చేయాలి అని చెట్టుపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అలానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విద్యార్థులను మోసం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ విద్యార్థి అమరవీరులను మోసం చేసిన కెసిఆర్, ఏ రోజైనా అమరవీరులను తలుచుకున్నావా, అదేవిధంగా కెసిఆర్ ఇంట్లో తప్ప ఏ ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చినారు. తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన నిరుద్యోగ యువత బతుకులు ఎట్లున్నాయో చూసినవా, ఎన్నో పోస్టులకు ఏళ్లుగా నోటిఫికేషన్ ఇవ్వకపోతే, పెట్టిన పోటీ పరీక్షల పేపర్లో లీక్ చేసింది మీ ప్రభుత్వం కాదా, ఈ బంగారు తెలంగాణలో ఎంతమంది యువతి యువకుల ఉసురు తీసుకున్నారో తెలియదా, 9 ఏళ్ల కాలంలో ఇస్తానన్న పోస్టులన్నీ, ఇచ్చిన నోటిఫికేషన్లు ఎన్ని, నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి రాక ఉన్నత చదువులు చదివిన యువత ఉపాధి పనులు చేసుకునే పరిస్థితికి తెచ్చినవ్, నిరుద్యోగులను ఎలాగో పట్టించుకుని సర్కార్ ఇక విద్యార్థుల గురించి అయినా ఆలోచిస్తుందా అంటే అది కనిపించదు. పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను ఇవ్వరు. ఉద్యోగాలు ఇవ్వనప్పుడు కనీసం స్వయం ఉపాధికైనా రుణాలు ఇవ్వాలని యువత ప్రాధాయపడుతున్న పట్టించుకోరు. పేరుకే సర్కార్ ఉద్యోగులు వారికి నెల నెల సమయానికి వేతనం వస్తుందన్న గ్యారెంటీ లేదు. దయచేసి నిరుద్యోగ యువత, విద్యార్థులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీని ఆదరించండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తుంది. పారదర్శక ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు. నిరుద్యోగ నిర్మూలన పై కాంగ్రెస్ పార్టీ నడుస్తుంది. ఫీజు రియంబర్స్మెంట్ మరి మెరుగైన ఉన్నత విద్య కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది. యువ మహిళ సాధికారితకి ప్రాధాన్యతనిస్తుంది. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్నికి ముగింపు పలుకుదామని విద్యార్థి లోకం, నిరుద్యోగ యువత అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ ఖాన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హైదయ్ తుళ్ళ, సీనియర్ నాయకులు అయ్యోరి యణయ్య, తుడి భగవాన్ రెడ్డి, బసరి కాని హరికృష్ణ, పోడేం నగేష్, బూర్గుల సతీష్, అంజిబాబు, ఏవిఆర్ మూర్తి, లంజపల్లి నరసయ్య తదితరలు పాల్గొన్నారు.

ఓరుగల్లు కీర్తి కిరీటం పీవీ నరసింహారావు

- ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు పీవీ
- నేటి భారత ఆర్థిక వ్యవస్థకు నాడు పీవీ పునాదులు
- బహుబాషా వేత్త, సాహితీవేత్త
- విదేశాంగ విధానంలో నూతన అధ్యాయం
- పీవీ శతజయంతిని ఘనంగా నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం
- కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్
- 103వ జయంతి సందర్భంగా హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న పీవీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

వరంగల్ జిల్లా బ్యూరో,(తీన్మార్ న్యూస్) :

ఓరుగల్లు కీర్తి కిరీటం పీవీ నరసింహరావు అని, తెలుగువాడు, అందులో తెలంగాణోడు దేశ ప్రధాని పదవి చేపట్టడం అందరికి గర్వకారణమని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. పీవీ 103వ జయంతి సందర్భంగా హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న పీవీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో జరిగిన ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు పీవీ అని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి విశేషమైన కృషి చేసిన ఆర్థికవేత్త పీవీ అని కొనియాడారు. నేటి భారత ఆర్థిక వ్యవస్థకు పునాదులు నాడు పీవీ వేసినవేనని గుర్తు చేశారు. కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా బహుబాషా వేత్తగా, సాహితీవేత్తగా, రచయితగా బహుముఖ ప్రజ్ఞాశాలి పీపీ అని కొనియాడారు. విదేశాంగ విధానంలో నూతన అధ్యాయాన్ని పీపీ లిఖించారని తెలిపారు. పీవీ శతజయంతిని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బిడ్డగా, శాసనసభ్యుడి నుంచి దేశ ప్రధానిగా ఎదిగిన మన బిడ్డ పీవీ అని అన్నారు. మన పీవీని ఘనంగా స్మరించుకోవాలనే 2020-2021 సంవత్సరం పొడవునా తెలంగాణ ప్రభుత్వం పీవీ శత జయంతిని నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో సంస్కరణల్లో భాగంగా భూ పరిమితి చట్టాన్ని తెచ్చి తన భూమిని సైతం దానం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పీవీ నరసింహరావు అని అన్నారు. సాంకేతికత, సంస్కరణలు, సామాజిక అంశాలతో పాటు విదేశాంగ విధానం, పరిశోధనలు, దేశ భద్రత, అణు పరిశోధన పలు రంగాల్లో పీవీ తనదైన ముద్ర వేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి పివి. నరసింహరావు కు భారత రత్న ఇవ్వాలని, పీవీ చిత్ర పటమును పార్లమెంటు లో పెట్టాలని, కేంద్రీయ యూనివర్సిటీ కి పివి. నరసింహరావు పేరు పెట్టాలని అసెంబ్లిలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. పీవీ జన్మించిన లక్నెపల్లి, పెరిగిన వంగర గ్రామాల్ని పర్యాటక ప్రాంతాలుగా తెలంగాణ ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని అన్నారు. అంతేకాకుండా నెక్లెస్‌రోడ్ పేరును పీవీ మార్గ్‌గా తెలంగాణ ప్రభుత్వం మార్చిందని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, డా.హరిరమాదేవి, ఏకశిల సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని పీవీ జయంతి

మక్తల్, జూన్ 28(తీన్మార్ న్యూస్) :

నారాయణపేట జిల్లా, మండలం మక్తల్ బహుముఖ ప్రజ్ఞాశాలి, భాషా కోవిదుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, గొప్ప సంస్కరణ యోధులని కొనియాడాడు వాకిటి శ్రీహరి డిసిసి అధ్యక్షులు నారాయణపేట జిల్లా, పీవీ నరసింహారావు నేడు వారి జయంతి పురస్కరించుకొని మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. వారిని స్మరించుకుంటూ పీవీ నరసింహారావు జీవితం అందరికీ ఆదర్శమన్నారు, పివి సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యాశాఖ మంత్రిగా అవకాశం వచ్చినప్పుడు నవోదయ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థలు తీసుకొచ్చిన ఘనత పివి గారిది, అంతేకాకుండా భూసంస్కరణలు అమలుపరిచిన మహా నాయకుడు , ప్రధానమంత్రిగా తన పాలనలో తనదైన ముద్ర వేస్తూ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత పివి కి దక్కింది, వారి జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన నాయకులు బి.నరసింహులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గొల్లపల్లి నారాయణ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు, సాయి ఫైనాన్స్ శీను, మందుల నరేందర్ పార్టీ సీనియర్ నాయకులు, ఏ.రవికుమార్ పట్టణ అధ్యక్షులు, పెద్దింటి మల్లేష్ ఎస్సీ సెల్ నియోజకవర్గం నాయకులు, మహ్మద్ ఫయాజ్, మైనార్టీ మండలం అధ్యక్షుడు, ఆనంద్ గౌడ్ నేరేడుగం, బాల గౌడ్ పుల్ మామిడి, ఆశన్న, మధు, కండక్టర్ మల్లప్ప, ఓబులేష్, కావలి రాజేందర్, కిష్టప్ప, శేఖర్ నాయకులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

నారాయణపేట, జూన్ 28(తీన్మార్ న్యూస్) :

కలెక్టర్, ఎస్పీ, జిల్లా జడ్జిలను హ్యూమన్ రైట్స్ సభ్యులు మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కోసం హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ ఫోరం (హెచ్ ఆర్ ఏ సి ఎఫ్) సంస్థ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష ఎస్పీ వెంకటేశ్వర్లు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టరు ఎస్పీతోపాటు జడ్జిలను మర్యాదగాపూర్వకంగా కలిసి మన హక్కుల పరిరక్షణపై సభ్యులు చర్చించారు. సమాజంలో పౌరుల హక్కులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారి తరఫున సంస్థ కృషి చేయాలని అధికారులు సూచించారు. సమాజానికి ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించాలని అన్నారు. ఇటు సంస్థ బృందం మాట్లాడుతూ.. మానవ హక్కుల పరిరక్షణకు తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. పుట్టినప్పటినుంచి చనిపోయే వరకు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కనీస హక్కులను కల్పించిందని. వాటి పరిరక్షణ కోసం కృషి చేస్తామని అన్నారు. సమాజంలో అవినీతి నిర్మూలన కోసం తమ వంతు పాత్ర పోషిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీరామ్, ఉపాధ్యక్షులు గవినోళ్ల జైపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ రావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేసిన రాష్ట్ర ఉప అధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్

మక్తల్, జూన్ 28(తీన్మార్ న్యూస్):

నారాయణపేట జిల్లా, మక్తల్ మండలం, జక్లేర్ గ్రామంలో మిత్రుడు పి.రవి అనారోగ్యంతో ఆకస్మిక మరణం చెందడంతో తెలిసిన వెంటనే జక్లేర్ గ్రామానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఎన్నో మంచి పనులు చేసిన ఎవరికి ఆపద వచ్చినా వెంటనే స్పందించి మా సంఘానికి తెలియజేసి ఎందరికో మంచి పనులు చేసిన మా రవికి ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ అలాగే ఆయన అంతిమ ఖర్చులకు సహాయం చేసినాము రవిని పరామర్శించడంలో పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడెం ఆశన్న, పేపర్ విలేకరి గణేష్ ముదిరాజు, శ్యాం ముదిరాజు, లక్ష్మీనారాయణ ముదిరాజ్, మక్తల్ యాదగిరి, రిపోర్టర్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సాయం అందించిన సబ్ రిజిస్ట్రార్

ములుగు, జూన్ 28 (తీన్మార్ న్యూస్):

నిరుపేద మృతుడి కుటుంబానికి సాయం అందించిన ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. ములుగు జిల్లా కేంద్రం గడిగడ్డకు చెందిన పాము కుంట్ల స్వామి ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా బుధవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతడి మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు 2 వేల రూపాయలు అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

బహుభాషా కోవిదుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు,మాజీ ప్రధానమంత్రి

- తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు జయంతి
- ఉత్సవాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హైదరాబాద్, జూన్ 28(తీన్మార్ న్యూస్):

తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు జయంతి సందర్భం గా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పివి నరసింహ రావు దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప ఆర్థిక వేత్తగా పేరు తెచ్చుకొని దేశానికి తన సేవలను అందించారు అని కొనియాడారు. దేశంతో పాటు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించిన ఆ మహానుభావుడికి తన చివరి రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవమానాలకు గురి చేశారన్నారు. కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్య మంత్రి కేసిఆర్ పివి నరసింహ రావు పట్ల ఉన్న అభిమానంతో వారి జయంతి, వర్ధంతి ఉత్సావాలను అధికారికంగా నిర్వహిస్తు వారి కుటుంబ సభ్యులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించి గౌరవించరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, పీవీ నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ సురభి వానిదేవి, విప్ ప్రభాకర్, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, ఎల్ రమణ, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞశాలి పీవీ నరసింహారావు

- మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

వెంకటాపూర్, జూన్ 28 (తీన్మార్ న్యూస్):

భారత ఆర్థిక సంస్కర ణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి పివి నరసింహ రావు అని మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ప్రధాని తెలుగుజాతి ముద్దుబిడ్డ కీర్తిశేషులు పీవీ నరసింహారావు గారి జయంతి సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గట్టెక్కించిన మహనీయుడు పివి అని ఆయన అన్నారు. ఆ మహనీయుని జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నామని కొనియాడారు ఆయన దేశానికి అందించిన సేవలను దేశ ప్రజలందరూ స్మరించుకోవాలని కోరారు. తెలంగాణ బిడ్డగా వారు దేశానికి అందించిన సేవలను మరువలేని వని సీఎం కేసీఆర్ పీవీ నరసింహారావుని గౌరవించుకుంటూ వారి కుమార్తె వాణి దేవికి పట్టుభద్రుల అవకాశం ఇచ్చి గెలిపించినారని అన్నారు. తొలి తెలుగు ప్రధాని బహుభాషా కోవిదుడు ఆర్థిక సంస్కరణల ఆధ్యుడు తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి వెంకటాపూర్ మండల కమిటీ నుండి ఘన నివాళులు అర్పిస్తున్నాము.

మత్స్య పరిశ్రమలకు రుణాల అందించడంలో బ్యాంకులు వేగం పెంచాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, జూన్ 28 (తీన్మార్ న్యూస్) :

జిల్లాలో మత్స్య పరిశ్రమలకు రుణాల అందించడంలో బ్యాంకులు వేగం పెంచాలనీ జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో ఈ ఏడాది మార్చితో ముగిసే త్రైమాసికానికి సంబంధించి బ్యాంకుల జిల్లా డిసిసి, డిఎల్ఆర్సి సమీక్షా సమావేశం బుదవారం జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇప్పటివరకు పంట రుణాలు, పీఎంఈజీపీ రుణాలు అందించడంలో బ్యాంకులు ముందు ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు అమలుపత్రంలో బ్యాంకుల పాత్ర కీలకమని తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఈ వర్షాకాల సీజన్లో సకాలంలో పంట రుణాలు అందించాలని సూచించారు. ఇతర ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్లు ముందుండాలన్నారు. ఈ సమావేశంలో నాబార్డు డీడీఎం రవి చైతన్య, ఆర్‌బీఐ ఎల్‌డీవో తాన్యా సంగ్మా, ఎస్‌బీఐ ఆర్‌ఎం అబ్దుల్ రహీం, ఏపీజీవీబీ ఆర్‌ఎం శ్రీధర్‌రెడ్డి,ఎల్డిఎం టి రాజ్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ నాగ పద్మజ, అన్ని బ్యాంకుల అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదానికి గురి అయిన ఇంటిని పరిశీలించి గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

- ప్రభుత్వం తరుపున ఆదుకుంటాం

గోవిందరావు పేట, జూన్ 28 (తీన్మార్ న్యూస్):

గోవిందరావు పేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ బుజమ్మ ఇల్లు ప్రమధవ షాత్తు అగ్ని ప్రమాదానికి గురి అయి పూర్తిగా కాలిపోయి దగ్ధం కాగా బుధవారం మధ్యాహ్నం స్థానిక నాయకులతో కలిసి అగ్ని ప్రమాదానికి గురి అయిన ఇల్లును పరిశీలించి అగ్ని ప్రమాదానికి గల కారణాలు బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కి చరవాణిలో సంప్రదించి అగ్ని ప్రమాద బాధితురాలికి తక్షణ సహాయం, ప్రభుత్వం తరుపున వచ్చేట్టువంటి సహాయం త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలని గోవింద్ నాయక్ తహసీల్దార్ కి సూచించారు. బాధిత కుటుంబాన్నికి భారత రాష్ట్ర సమితి పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా నిలిచి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదానికి గురి అయిన ఇంటిని పరిశీలించిన వారిలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తో పాటు ఎంపీటీసీ వెలిశాల స్వరూప, సర్పంచులు మోహన్ రాథోడ్, ధారవత్ రాకేష్ నాయక్,లాకవత్ నర్సింహ నాయక్, జగన్,అజ్మీరా బిక్కు, ధారవత్ రమేష్, హాటియ్యా, లచ్చి రాం, చుక్క గట్టయ్య,బైకనీ ఓదెలు,కొండా రమేష్,రేండ్ల శ్రీనివాస్, కొంపల్లి కృష్ణారెడ్డి, సామ సుందర్రావు, మీస రవి,కుమ్మరి వెంకన్న, గోదా కనకయ్య, దర్శనాల సంజీవ్, ఇనుముల సాంబశివరావు,అల్లం సమ్మయ్య, తాటికొండ శ్రీనివాస చారి,మంచికల పూడి రేణుక, ఇనుముల సామేల్, ఎనగందుల మల్లయ్య, సాంబయ్య, పీరాల కృష్ణయ్య, సుడి సతీష్ రెడ్డి,ఊటుకూరు వెంకటరామయ్య, పసుల భద్రయ్య, బొల్లి రాజాలు, భానోత్ మౌత్య దౌర్య మోతిలాల్, దేవజి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగి తన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 28 (తీన్మార్ న్యూస్) :

ప్రభుత్వ వేతనం పొందుతున్న ప్రతి ఉద్యోగి తన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం ఉదయాన్నే వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, కొత్తకోట మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ బాలుర, బాలికల పాఠశాలను సందర్శించి ఉదయాన్నే ప్రార్థనలో పాల్గొని అందరినీ ఆశ్చర్య చకితులను చేశారు. పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అందరికి ఏకరూప దుస్తులు వచ్చాయా, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్ లు, నోట్ పుస్తకాలు అందాయ అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్ని వచ్చాయని విద్యార్థులు తెలిపారు. శ్రద్ధతో బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. బోర్డు పై రాసి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు బహూకరించారు. అంతకు ముందు కలెక్టర్ వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయి. ఆసుపత్రిలో ఉన్న పరిశుభ్రత, రోగులకు ఉదయాన్నే ఇచ్చే పాలు, బ్రెడ్ నాణ్యతను పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది ఆప్యాయతతో పలకరించి వారికి అవసరమైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కొత్తకోటలో మున్సిపల్ వార్డులలో తిరుగుతూ పారిశుధ్యం ను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, ఇతర సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. పారిశుధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని, ప్రతి వార్డుకు సిబ్బందిని కేటాయించి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. మరోమారు వచ్చినప్పుడు వార్డులు అన్ని పరిశుభ్రంగా కనిపించాలని హెచ్చరించారు. ప్రభుత్వ వేతనం పొందుతున్న ప్రతి ఉద్యోగి తన విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి ప్రజలకు సేవ చేయాలన్నారు. అప్పుడే జిల్లా అభివృద్ధి తో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అన్నారు. కొత్తకోట మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊషన్న

పెబ్బేరు, జూన్ 28(తీన్మార్ న్యూస్) :

రవాణా రంగ కార్మికుల అభి వృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊషన్న, కార్యదర్శి రాము డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆర్టీఓ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ఆదాయం, దుర్భరమైన జీవితాలు, అధికారుల నుంచి వేధింపులు, ఆరోగ్య సమస్యలు, సామాజిక భద్రత లేకపోవడం, రోడ్లపై అసురక్షిత భావన వంటి అనేక సవాళ్లను రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్నారనీ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్క రించడంపై నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో భీముడు, ఎండి ముక్తార్, రాఘవేందర్ గౌడ్, కమల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అధికారంలోకి వచ్చ ఏ హామీలు నెరవేర్చలేదు

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం
- ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి

పెబ్బేరు, జూన్ 28(తీన్మార్ న్యూస్):

దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రంగాపురం గ్రామంలో మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కొండారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. కేసీఆర్ అధికారంలో వచ్చిన రెండు పర్యాయాలు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని లక్ష లోపు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని చిన్నారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ, 24 గంటల ఉచిత కరెంట్, ఉద్యోగాలు, వడ్డీ లేని రుణాలు, దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ, పోడు పట్టాల పంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ మోసాల చిట్ట తెల్లారుతుందని మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో దేశంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని తెస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చడంతో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, గ్రామ అధ్యక్షుడు చిన్నోడు, ఉపాధ్యక్షుడు దాది రాముడు, సోషల్ మీడియా కన్వీనర్ మిద్దె శ్రీకాంత్, బేరికి లక్ష్మణ్, మండల యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, ఎన్ఎస్ యూఐ గ్రామ అధ్యక్షుడు ఉపేందర్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ దామోదర్ నాయుడు, ఎద్దుల నరేష్, డి.వెంకటేష్, ఆటో బాలస్వామి, బాపన్ పల్లి చంద్రశేఖర్, బాపన్ పల్లి వీరన్న, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో వనపర్తి జిల్లా క్రీడాకారుల ప్రతిభ

పెబ్బేరు, జూన్ 28(తీన్మార్ న్యూస్):

హర్యానాలోని రోహతక్ లో 10వ జూనియర్ జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బాలుర జట్టు మిక్స్ డ్ టీం ద్వితీయ స్థానంగా నిలిచాయి. బుధవారం జరిగిన ఫైనల్ తుది పోరులో బాలుర జట్టు మహారాష్ట్ర జట్టుపై అలాగే మిక్స్ డ్ టీం హర్యానా టీం పై ఓడిపోవడంతో ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. తదనంతరం నిర్వాహకుల చేతుల మీదుగా క్రీడాకారులు కప్పుతో పాటు సిల్వర్ మెడల్ అందుకున్నారు. జిల్లా క్రీడాకారులు బాలికల విభాగంలో సింధూ, మస్రత్ (కంచిరావు పల్లి) పూజ (గోపాల్ దినే), సమీనా(గోవర్ధన్ గిరి), బాలుర విభాగంలో లోకేష్ (పాతపల్లి) , కృష్ణ, నవీన్, సాయి బాలాజీ, తెలంగాణ బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఇందులో టోర్నమెంట్ బెస్ట్ షూటర్స్ గా లోకేష్ నవీన్ లకు ప్రత్యేక బహుమతిని అందజేశారు. రన్నర్ గా గెలుపొందిన క్రీడాకారులకు తెలంగాణ టార్గెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి రేవంత్ . అభినందించారు, జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలలో సిల్వర్ మెడల్ సాధించడం పట్ల చాలా గర్వంగా ఉందని అలాగే మరిన్నో పతకాలు సాధించి జిల్లా పేరును దేశ నలుమూలల తెలియజేసేలా కృషి చేయాలని అలాగే మరిన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమ శంకర్ మరియు అధ్యక్షులు నర్సింహా వెంకటేష్ గెలుపొందిన క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని కొనియాడారు.

మదనాపురం మండలానికి బండి రాక

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 28 (తీన్మార్ న్యూస్):

మదనపురం మండలానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వస్తున్నారు మధ్యాహ్నం, 2:15, నిమిషాలకి మండల కేంద్రానికి బండి సంజయ్ చేరుకొని మదనపుర టౌన్ లో చౌరస్తాలో శ్రీ భారీ అభయాంజనేయ స్వామి విగ్రహం దగ్గర అమ్మవారి గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కురుమూర్తి స్వామి ఆలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి, మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు, మున్సిపాలిటీలో జరిగే భారీ బహిరంగ సభకి హాజరవుతారు. కావున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బండి సంజయ్ కి స్వాగతం పలికి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని మదనపురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు కృష్ణ యాదవ్ తెలిపారు.

వరంగల్ ఐ హాస్పిటల్‌లో పాకో మిషన్ల ప్రారంభోత్సవం

- సందర్భంగా మంత్రి హరీష్ రావు వీడియో కాన్ఫరెన్స్
- తదనంతరం పాకో మిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్, జూన్ 28(తీన్మార్ న్యూస్):

వరంగల్ ఐ హాస్పిటల్ లో పాకో మిషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలని సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ఈ యంత్రాలను అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేలుగం సత్యనారాయణ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం రాజ్ కిషోర్, డివిజన్ అధ్యక్షులు బొల్లు సతీష్, వైద్యాధికారులు, సిబ్బంది, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బండ్ల ఉపేందర్

నకిరేకల్ ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్):

మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం రామన్న పేటలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి మాల మహానాడు జాతీ య అధ్య క్షులు తాళ్లపల రవి, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు, గుండాలు మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాసమల్ల సుదర్శన్ అధ్యక్షతన ఏకగ్రీవ తీర్మానం చేసి బండ్ల ఉపేందర్ గ్రామం మునిపంపుల(తుమ్మబావిగూడెం) మండలం రామన్నపేట మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ రత్నయ్య, దొంత సత్యం, కుశంగుల రాజు, నాగటి జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఓటీ పోలీసుల ఆకస్మిక తనిఖీ

రాజాపేట, జూన్ 28(తీన్మార్ న్యూస్):

మండల కేంద్రంలో ఎస్ఓటి పోలీసులు ఆకస్మిక తనిఖీ చేసి ఓ వ్యక్తి వద్ద నుండి 8 డొమెస్టిక్ సిలిండర్లు, నాలుగు కమర్షియల్ సిలిం డర్లు పట్టుకొని రాజాపేట పోలీసులకు బుధవారం అప్పచెప్పారు. ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మజూర్ అలీ (ఎండి గోరమియ్య) సిలిండర్ల నుండి చిన్న సిలిండర్లోకి గ్యాస్ నింపి విక్రయిస్తున్నాడని పక్క సమాచారం మేరకు స్థానిక పోలీసులతో కలిసి ఈ యాదాద్రి జిల్లా ఎస్ఓటి టీం ప్రవర్ధన్, సీతారాంలు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా గోర మియా వద్ద నుండి 8 డొమెస్టిక్ సిలిండర్లు, నాలుగు కమర్షియల్ సిలిండర్లు, గ్యాస్ నింపే రాడ్స్ రెండు స్వాధీనం చేసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు ఎస్ఐ సుధాకర్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇంటింటికీ బీజేపీ భరోసా యాత్రలో పాల్గొన్న భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

ఇబ్రహీంపట్నం, జూన్ 28(తీన్మార్ న్యూస్):

ఇంటింటికి బీజేపీ పార్టీలో భాగం గా ఇబ్రహీం పట్నం నియోజక వర్గం, తుర్క యంజల్ మున్సిపల్ పరిధిలోని కొహెడ లోని స్థానిక బిజెపి నాయకుల సమావేశ కార్యక్రమానికి భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి ప్రచారం నిర్వహించి మోడీ 9 ఏండ్లలో చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు సామల బాల్ రెడ్డి,కొత్త చంద్ర రెడ్డి, రంగారెడ్డి జిల్లా కోశాధికారి తుర్కయంజాల్ రైతు సేవసహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్, తుర్కయంజల్ మున్సిపల్ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్, తుర్కయంజల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి యాంజల శ్రీనివాస్ రెడ్డి, బిజెవైఎం నరసింహ రెడ్డి, 204 బాత్ అధ్యక్షులు రామిడి మోహన్ రెడ్డి, యుషాఫ్ రెడ్డి, కోమటిశేట్టి బిక్షపతి, మాజీ సర్పంచ్ అర్జున్ గౌడ్, సళ్లగారి రంగారెడ్డి, తీగల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురువయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్

- రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేత

ఇబ్రహీంపట్నం, జూన్ 28(తీన్మార్ న్యూస్) :

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని తొర్రుర్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన వర్కలా గురువయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్ పరామర్శించి వారి కుటుంబానికి రూ.10,000/- ఆర్థిక సహాయం చేసి వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఈ విషాద కార్యక్రమంలో తొర్రుర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ భుజంగ రెడ్డి, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడాల గణేష్, కాసుల పాండు, కొండాపురం శ్రవణ్ కుమార్, మల్లేష్, జంగయ్య, ఎరుకొండ రాములు, ఎరుకొండ కుమార్, బసవపురం కృష్ణ, బసవపురం శివ, సంగం లడ్డు, కాకులారం జగన్, పరమేష్, యాదగిరి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కేసీఆర్ బీసీలకు లక్ష రూపాయలు, గృహలక్ష్మి పథకాలు

- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 28 (తీన్మార్ న్యూస్):

మంత్రి ఫామ్ హౌస్ కోసమే రైతుల భూములు లాక్కొంటున్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపణ మంత్రి నిరంజన్ రెడ్డి తన ఫార్మ్ హౌజ్ కోసం చెరువు కట్ట ఎత్తు పెంచి 300 ఎకరాల పేద రైతుల భూములను నీళ్లల్లో ముంచుతున్నాడని, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా వనపర్తి జిల్లా, గోపాల్ పేట మండలంలో మంగళవారం పర్యటించారు. యాత్రను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బుద్దారం గ్రామంలో మంత్రి ఫార్మ్ హౌజ్ నుంచి బోటింగ్ చేయడం కోసమే రైతుల భూములు బలవంతంగా గుంజుకొని చెరువు కట్ట ఎత్తు అమాంతం పెంచుతున్నారని అన్నారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతులను మంత్రి పోలీసులతో భయపెడుతున్నారని ఆరోపించారు. పర్యాటకం పేరుతో రైతుల భూములను లాక్కోవద్దని హెచ్చరించారు. రైతు ముఖ్యమంత్రిగా చెలామని అయ్యో కేసీఆర్ కు రైతుల కన్నీళ్లు పట్టవన్నారు. జిల్లాలో మంత్రి నిరంజన్ రెడ్డి ఆగడాలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. రూ.1,400 కోట్లతో కట్టిన సచివాలయనికి సీఎం కేసీఆర్ ఎన్నడూ రావడం లేదన్న ఆయన సెక్రటేరియేట్ కు రాని ముఖ్యమంత్రికి నేలకు రూ.3,36,000 వేల జీతం ఎందుకని నిలదీశారు. ప్రజల సొమ్మును దోచుకుంటూ కేసీఆర్ కుటుంబం విలాసవంతమైన జీవితం గడుపుతుందని విమర్శించారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కేసీఆర్ బీసీలకు లక్ష రూపాయలు, గృహలక్ష్మి పథకాలు ప్రకటిస్తున్నాడని వాటిని ప్రజలేవరూ నమ్మొద్దన్నారు. కబీఎస్పీ అధికారంలోకి వస్తే లక్షల కోట్ల సంపద మీద పేదలకు అధికారం దక్కుతుందని అన్నారు. బహుజనులంతా ఏకమై వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, ఇంఛార్జ్ లు నాగనమోని చెన్నరాములు, పంబ ఎల్లస్వామి, నాయకులు మిద్దె మహేష్, గడ్డం మహేశ్, రంజిత్, రాములు, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్

- ఇంటింటికీ బిజెపి నేతల పర్యటన

ఇబ్రహీంపట్నం, జూన్ 28(తీన్మార్ న్యూస్):

మహాజన్ సంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తూర్కయంజల్ మున్సిపాలిటీ ఇంజపూర్ గ్రామంలో 223వ బూతులో ఇంటింటికి వెళ్లి భారత ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన లో సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు నోముల దయానంద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, వనపర్తి ఇంఛార్జి ప్రతాప్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, స్టేట్ ప్రోటోకాల్ కన్వీనర్ నోముల కార్తీక్ గౌడ్, కొండ్రు పురుషోత్తం, మల్లెల ప్రేమ్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీకగా బక్రీద్ (ఈదుల్ జుహా) పండుగ



- ముస్లింలు జరుపుకునే రెండవ పండుగ
- ముస్లిం సోదరులకుబక్రీద్ (ఈదుల్ జుహా) శు భాకాంక్షలతో ప్రత్యేక కథనం

బక్రా ఈద్ లేదా బక్రీద్ అని కూడా పిలువబడే ఈద్ అల్-ఫితర్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ముస్లింల రెండవ అత్యంత ముఖ్యమైన పండుగ.ఈద్ అల్-అదా ప్రవక్త అబ్రహం తన కుమారుడిని బలి ఇవ్వమని అల్లాహ్ చేత పరీక్షించబడిన తర్వాత దేవునికి విశ్వాసపాత్రంగా ఉన్నాడని గుర్తుచేస్తుంది.

ముస్లింలు త్యాగానికి ప్రతీకగా బక్రీద్ (ఈదుల్ జుహా) ఇస్లామిక్ కాలమాని ప్రకారం 12వ నెల అయిన జిల్ హిజ్జా 10వ తేదిన పండుగ జరుపుకోవడం జరుగుతుంది..ఈ నెల 21వ తేదీన బక్రీద్ పండుగ జరుపుకోవడానికి ముస్లిం సోదరులు సిద్ధమయ్యారు..బక్రీద్ పండుగ రోజున జరిగే సామూహిక నవాఫిల్ కోసం నగరంలోని ఈద్గాలు,మసీదులు సుందరంగా అలంకరించారు..త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను 'ఈదుల్ జుహా అని కూడా అంటారు.బక్రీద్ రోజున ప్రార్థనల ద్వారా జంతువులను బలి ఇవ్వడం ఆచారంగా వస్తుంది..ఈ పండుగను ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.బక్రీద్ పండుగ రోజున శివారు ప్రాంతాలలోని ఈద్గాలలో ప్రార్థనలు చేస్తారు..కూలీకుతుబ్ షాల కాలంలో మాదన్న పేట్ లోని ఈరాలలో ప్రార్థనలు జరుపుకునే వారు.మూడో నిజాం మీర్ అక్బర్ అలీఖాన్ సికిందర్ జా టైంలో మీరాలం చెరువు సమీపంలో విశాలమైన ఈద్గా నిర్మించారు.ముస్లింలు రంజాన్,బక్రీద్ పండుగ సమయాలలో సామూహిక ప్రార్థనలు జరుపుకునేందుకు చెరువు గట్టున 40 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ఈద్గ నే మీరాలం ఈద్గ అంటారు.ప్రార్థనల కోసం వేలాదిగా తరలి వచ్చే ముస్లిం సోదరుల కోసం టెంట్లు ఏర్పాట్లు చేస్తుంటారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తుంటారు.

త్యాగానికి ప్రతీకే బక్రీద్ చరిత్ర...

దైవ ప్రవక్తలలో ఒకరైన స్కాత్ స్వరహీం (అలై) తప ప్రియ తనయుడైన హజ్రత్ ఇస్మాయిల్ (అలై)ల త్యాగనిరతిని స్మరించుకుంటూ జరుపుకునే పండుగే బక్రీద్.హజ్రత్ ఖబ్రహీం (అలై)ను వృద్ధాప్యంలో కలిగిన సంతానమే హజ్రత్ ఇస్మాయిల్, (అలై),ఒకరోజు హజ్రత్ ఇబ్రహీం (అలై) ఏకైక కుమారుడైన హజ్రత్ ఇస్మాయిల్ (అలై)ను దేవుని మార్గంలో బలిచేస్తున్నట్లు కలగన్నాడు. ఈ "స్వప్నాన్ని దేవని తరఫున ఓ సంకేతంగా తలచి ఆయన తన ముద్దుల కుమారున్ని దైవ మార్గంలో త్యాగం చేయాలన్న దృఢ సంకల్పంతో తండ్రి విషయాన్ని కుమారుడికి చెప్పారు.మీకు ఏ ఆదేశం ఇవ్వడం జరిగిందో.. ఆ ఆదేశాన్ని శిరసావహించండని కుమారుడు బదులిచ్చారు.దీంతో కుమారుడిని బలి ఇవ్వడానికి తండ్రి సిద్ధమయ్యాడు.నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి తండ్రి దృష్టి కుమారుడి ముఖం పై పెడితే పుత్ర వాత్సల్యం అడ్డురావద్దనే ఉద్దేశ్యంతో హజ్రత్ ఇస్మాయిల్ (అలై)ను బోర్లా పడుకోబెట్టాడు.కత్తిని తన చేతులతో పట్టుకుని కుమారుడిని బలి ఇవ్వడానికి ఉపక్రమించడంతో అల్లాహ్ ప్రసన్నమై హజ్రత్ ఇస్మాయిల్ (అలై) స్థానంలో పొట్టేలును ఉంచుతారు.ఈ ఘటనను స్మరిస్తూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారు.వారి త్యాగాన్ని స్మరిస్తూ ముస్లిం సోదరులు బక్రీద్ రోజు ఈద్గ వెళ్లి ప్రత్యేక సమాజ్ ప్రార్థన చేసి ఈద్ ముబారక్ అని సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతారు.అనంతరం జంతువులను ఖుర్బానీ ఇస్తారు. ఈ ఖుర్బానీ చేసిన మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని నిరుపేదలకు,మరో భాగాన్ని బంధువులకు,మూడవ భాగాన్ని తమ కోసం వినియోగించుకుంటారు.పాతబస్తీలో ఊపందు కున్న జంతువుల విక్రయాలు..బక్రీద్ పండుగ రోజున మేకలను, గొర్రెలను బలివ్వడం సాంప్రదాయంగా వస్తున్న నేపథ్యంలో ఆర్థిక స్థోమతకు అనుగుణంగా ముస్లింలు జంతువులను కొనుగోలు చేస్తుంటారు.నగరంలో ఎక్కడ చూసినా నేక పోతులు,గొర్రెల మందలే కనిపిస్తున్నాయి. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మేక పోతులు,గొర్రెలు,పాట్టెళ్లను తీసుకువస్తున్న వ్యాపారులు రోడ్ల పక్కన టెంట్లు వేసి విక్రయాలు జరుపుతున్నారు. ఒక్కొక మేక పొట్టేలు రూ.10వేల నుంచి 25 వేల ధర పలుకుతుంది.

7 కోట్ల 92లక్షల అభివృద్ధి పనులలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 28(తీన్మార్ న్యూస్):

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆధిబట్ల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో 7.92 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం కొంగరకలాన్ లోని సర్వే నంబర్ 300లో 3.5ఎకరాల భూమిని క్రీడా ప్రాంగణం కొరకు ఎమ్మెల్యే స్థల పరిశీలన చేశారు.

బీసీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్‌ని కలిసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కుమ్మర సంఘం సీనియర్ నాయకులు

ఇబ్రహీంపట్నం, జూన్ 28(తీన్మార్ న్యూస్):

ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న ప్రతి కుమ్మర వృత్తిదారులందరికి లక్ష రూ.ఆర్థిక సహాయం అంధే విధంగా చూడాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కుమ్మర సంఘం సీనియర్ నాయకులు బిసి రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కుమ్మర యువత అధ్యక్షులు ఆడాల గణేష్ మాట్లాడుతు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వ్యాప్తంగా కుమ్మర వృత్తిదారులు 12 వందల మంది లక్ష రూ. లక్ష ఆర్థిక సహాయం కోసం ఆన్లైన్ లో అప్లై చేసుకోవడం జరిగింది. అప్లై చేసుకున్న ప్రతిఒక్కరికి లక్ష రూ.ల ఆర్థిక సహాయం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రకటించిన ప్రభుత్వ పథకాలు ప్రతిఒక్కరికి చేరే విధంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని అలా కాని పక్షంలో ప్రభుత్వ వ్యతిరేకతను మూటగట్టుకొవలసిన ప్రమాదం ఉంటుందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అప్లై చేసుకున్న వారికి ఇస్తే ఆర్థికంగా కొంత వెసులుబాటు ఉంటుందని దీని ద్వారా పనిముట్లు తెచ్చుకుని అంతరించిపోతున్న కుమ్మర వృత్తిని కాపాడుకోవడం కోసం అనీ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుమ్మర సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు బస్వాపురం కృష్ణ, నియోజకవర్గం గౌరవ సలదారుడు ఏరుకొండ రాములు, ఇబ్రహీంపట్నం టౌన్ కుమ్మర కమిటీ అధ్యక్షుడు బస్వాపురం మల్లేష్, ఇబ్రహీంపట్నం మండల కుమ్మర కమిటీ అధ్యక్షుడు బత్తుల జంగయ్య, ప్రధాన కార్యదర్శి బస్వాపురం శివకుమార్, యాచారం మండల కుమ్మర కమిటీ అధ్యక్షుడు కొండపురం శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కాకులారం జగన్, నియోజకవర్గం కుమ్మర యువత విభాగం ఉపాధ్యక్షుడు సంఘం లడ్డు, మంచాల మండలం అధ్యక్షులు ఏరుకొండ కుమార్, కుమ్మర సంఘం సీనియర్ నాయకులు బస్వాపురం యాదగిరి, గణేష్ తధితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

భువనగిరి కలెక్టరేట్, జూన్ 28(తీన్మార్ న్యూస్):

పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెన్షనర్స్ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు అందజేయాలని, పెన్షనర్లకు ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు, అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో ఆమోదించాలని, పెన్షనర్లకు కూడా తెలంగాణ ఇంక్రిమెంట్ను ఇవ్వాలని, మెడికల్ అలవెన్స్ ను 600 నుండి 2000 రూపాయలకు పెంచాలని, రెండవ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని ,ఇవ్వాల్సిన డిఏ బకాయిలను వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా ఇవ్వాలని, ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో పెన్షనర్లకు విశ్రాంతి భవనములను ప్రభుత్వం నిర్మించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రం బుధవారం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు బండారు రవివర్ధన్, కడారు రమేష్ బాబు, బొమ్మ కంటి బాలరాజు, యమగాని బుగ్గయ్య, డి.బాల నర్సయ్య, ఎం.బాలేశ్వర్, నర్సయ్య, జి.జగన్ మోహన్, జి. సతీష్, వై.పురుషోత్తం రెడ్డి, జి. లక్ష్మీనారాయణ, వి.యాదగిరి,ఎస్.బాల బాలకిషన్, పి.శంకర్ రెడ్డి, వి.బాల్ రెడ్డి, కే.బిక్షపతి, ఎం.సాంబయ్య గౌడ్, ఎన్.లచ్చయ్య, కే.సీనారెడ్డి, వి.రాజా రాములు, వి.శ్రవణ్ కుమార్, జి.రాములు తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్సై సుధాకర్ రెడ్డి

రాజాపేట, జూన్ 28(తీన్మార్ న్యూస్):

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాజాపేట పోలీస్ స్టేషన్ లో బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మత సామరస్యంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కేసుల విషయంలో ఇరువర్గాలు రాజీ కోసం ప్రయత్నించాలని లేనియెడల వారికే నష్టం వాటిల్లుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి జాంగిర్, తయ్యబ్ ఆలీ, యూసుఫ్, షరీఫ్, హుస్సేన్, అషు, బాబా, ఫయాజ్ తదితరులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

323 రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

రాజపేట, జూన్ 28(తీన్మార్ న్యూస్):

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలంగా పరిపాలన సౌలభ్యం మేరకు ఏర్పాటుచేసి గెజిట్ ను విడుదలచేయలని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున గ్రామస్తులు చేపట్టిన దీక్ష 323 వ రోజు చేరుకుంది. చుట్టు ఉన్న గ్రామప్రజల, మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, చల్లురి చిన్నపోచయ్య, కొన్నే పోచయ్య, బండరీ రాజు, కలకుట్ల కొమురయ్య, బిజ్జల వెంకటిలింగం, కటకం నగేష్, కటకం శివ, బొమ్మ నరేశ్, కటకం ప్రశాంత్, కటకం గణేష్, తుంగ యాదగిరి, గొర్రె%శీ%కల శంకరయ్య, గణపురం నర్సింహులు, బల్ల బాలరాజు, లెల్లెపటి పాపిరెడ్డి, యం.డి.హుషేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశేలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో పాల్గోన్న అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిల పక్షనాయకులు పాల్గొన్నారు.

'గాండ్ల'ను వరించిన అదృష్టం

- ఏడోసారి చైర్మన్‌గా ఎన్నికైన నర్సింగరావు

రాజపేట, జూన్ 28(తీన్మార్ న్యూస్):

రాజపేట పాల సొసైటీ చైర్మన్‌గా వరుసగా ఏడోసారి గాండ్ల నర్సింగ రావు ఎన్నికయ్యారు. బుధవారం ఎన్నికల అధికారి రాపోలు రామ చంద్ర రెడ్డి ఎన్నికలను నిర్వహించారు. మదర్ డైరీ పరిధిలోని రాజపేట సొసైటీ ఎన్నికలలో భాగంగా మొదటగా ఖాళీగా ఉన్న మూడు డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలు జరుపగా సంధిల భాస్కర్ గౌడ్, చిగుళ్ల సిద్ధులు, అనిత లు ఎన్నికయ్యారు. అనంతరం చైర్మన్ స్థానానికి ఇద్దరు డైరెక్టర్లు గాండ్ల నర్సింగరావు, సంధిల భాస్కర్ గౌడ్ లు పోటీ చేయగా 10 మంది డైరెక్టర్లు ఓటర్లు కాగా చెరో ఐదు ఓట్లు సమానంగా వచ్చాయి. దీంతో ఇరువురి ఒప్పందం మేరకు ఎన్నికల అధికారి రామచంద్రా రెడ్డి లాటరీ తీయగా గాండ్ల నర్సింగరావుకు అదృష్టం వరించింది. దీంతో చైర్మన్ గా గాండ్ల నర్సింగరావును ఎన్నికల అధికారి ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. వరుసగా ఏడోసారి బిజెపికి చెందిన గాండ్ల నర్సింగరావు చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల బిజెపి శ్రేణుల్లో ఆనందం నెలకొంది. ఆయనను పలువురు అభినందించి సత్కరించారు. మిఠాయి తినిపించారు. సొసైటీ అభివృద్ధికి పాడి రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించనున్నట్లు గాండ్ల నర్సింగరావు హామీ ఇచ్చారు.

రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌ను గడపగడపకు చేర్చి విజయవంతం చేయాలి

- తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్

ఇబ్రహీంపట్నం, జూన్ 28(తీన్మార్ న్యూస్):

కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే జులై 2న నిర్వహించే రాజీవ్ ఆన్ లైన్ క్విజ్ కా%శీ%పిటేషన్ లో భాగంగా బుధవారం ఉదయం స్థానిక రొక్కంసత్తిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఇంకా వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలోని యువకులను ప్రోత్సహించడం కోసం, రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ లో యువత పాల్గొని విజయవంతం చేయాలని, పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్ లో 16 నుండి 35 ఏళ్ల వయస్సు ఉన్న వారు అర్హులని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ జూలై 1, 2023,పరీక్షా నిర్వహణ తేది జూలై 2, 2023న ఉంటుందన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలోని యువకులను ప్రోత్సహించడం కోసం రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 7661899899 నెంబరు కు మిస్డ్ కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కోసం వెబ్ సైట్ rajivgandhiyouthquiz.com లేదా 8142903456, 8142803456 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో రాజీవ్ ఆన్ లైన్ క్విజ్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చారగొండ వెంకటేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్స్ కోశిక ఐలయ్య, కాకుమాను సునీల్, మల్లేష్, కుంట గోపాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కాకుమాను చిన్నయ్య, అలీ భాయ్, సీనియర్ నాయకులు మంకాల దాసు, లిక్కి వెంకటరెడ్డి, గుడ్ల అర్జున్, సుర్వి ఆనంద్ గౌడ్, స్థానిక మున్సిపాలిటీ నాయకులు తధితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా నష్టపోయింది పద్మశాలిలే

- నా ఊపిరి ఉన్నంతవరకు నేతన్నలకు అండగా ఉంటా
- జిల్లా అధ్యక్షులు తిరందాస్ ధనుంజయ

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 28(తీన్మార్ న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ (గ్రీన్ ల్యాండ్) లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు రామ శ్రీనివాస్, బూర మల్లేశం, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కుల దైవమైన మార్కండేయ స్వామికి స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తిరందాస్ ధనుంజయ మాట్లాడుతూ పద్మశాలీలు విద్యా, ఉద్యోగ రాజకీయ ఉపాధి రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారని, తెలంగాణ స్వరాష్ట్రలో ప్రభుత్వం పద్మశాలిల సంక్షేమం అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న పద్మశాలిల నేతన్నల సమస్యలపై జిల్లా పర్యటన చేపట్టనున్నట్లు తెలిపారు. నేతన్నలకు సిరిసిల్ల తరహాలో ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం కులవృత్తుల సంక్షేమానికి అందిస్తున్న ఫలాలు కొన్ని బీసీ కులాలకే పరిమితమయ్యాయని , చేతివృత్తితో ఆధారపడి జీవిస్తున్న నేతన్నలకు ప్రభుత్వ సహాయం అందడం లేదని అన్నారు. ఇటీవల ప్రకటించిన బీసీ రుణాలలో పద్మశాలీల కుటుంబాలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వమైనా పద్మశాలీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ ఎన్నికల అనంతరం విస్మరించడం జరుగుతుందని పద్మశాలీలు ఇప్పుడైనా మేల్కొని మన హక్కులను మన ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. నా ఊపిరి ఉన్నంతవరకు సంఘానికి నేతన్నలకు అండగా ఉంటానని కుల బంధువులకు ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. జిల్లా సమస్యలను రాష్ట్ర కమిటీతో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు చుంచు నాగభూషణం, కార్యనిర్వాహక అధ్యక్షుడు తడక రమేష్, ఉపాధ్యక్షులు అల్లే బాల్ లింగం, అంకం మురళి, కట్కం వెంకటేష్, బేతి రాములు, ఐటిపాముల రవీందర్, పాశికంటి లక్ష్మీనరసయ్య, ప్రధాన కార్యదర్శి రాపోల్ వీర మోహన్, కోశాధికారి బింగి రాములు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా చెట్టిప్రోలు శ్రీధర్, ప్రచార కార్యదర్శి గుజ్జా అశోక్, 10 మంది కార్యదర్శులు, 10 మంది సహాయ కార్యదర్శులు, 10 కార్యవర్గ సభ్యులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు ధనుంజయ ను రాష్ట్ర కమిటీ సభ్యులను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

దామరచర్ల, జూన్ 28(తీన్మార్ న్యూస్):

దామచర్ల మండల కేంద్రంలోని వాడపల్లి చెక్పోస్ట్ దగ్గర టిప్పర్ బైక్ ఢీకొన్న ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పొందుగుళ్ల గ్రామానికి చెందిన యువకుడు దామరచర్ల వైపు వస్తుండగా టిప్పర్ ఢీకొని మృతి చెందాడు. యువకునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. వాడపల్లి ఎస్సై మామిడి రవికుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాల సెంటర్ చైర్మన్ సురేష్ ఎన్నిక

ఆలేరు రూరల్, జూన్ 28(తీన్మార్ న్యూస్):

మండలంలోని కొల్లూరు గ్రామంలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఎన్నికలు కొల్లూరు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి పాపిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా పాల సంఘం చైర్మన్ గా దార సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా అచ్చిని బిక్షపతి, గ్యాలపాక సాంబులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే పాల సెంటర్ డైరెక్టర్ గా ఎదిగి పార్టీ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు హాజరవుతూ చిన్న వయసులోనే చైర్మన్గా ఎన్నిక కావడంపై పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరికొప్పుల కిష్టయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు ఐలి కృష్ణ, నాయకులు గాజుల చంద్రయ్య, గ్యాదపాక మధు, యాదగిరి, కొల్లూరు యూత్ అధ్యక్షులు గాజుల పరమేష్ యాదవ్, కట్కూరి గోపి, గాజుల గాజుల మల్లికార్జున్, పొంతం సందీప్, పొంతం వెంకటేష్ యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ గ్యాదాపాక మహేందర్, పొంతం శ్యామ్, గంగరాజు, రామకృష్ణ, గాజుల సత్తయ్య, గాజుల నరసయ్య, కోటగిరి శ్రీధర్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కటకం వెంకటేష్

రాజాపేట, జూన్ 28(తీన్మార్ న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడుగా కటకం వెంకటేశం కి నియామక పత్రంను బుధవారం చిట్టిప్రోలు శ్రీనివాస్ అందచేశారు. ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా అధ్యక్షుడుగా ధీరాందాసు దనుంజయ, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా తడక రమేష్, ప్రధాన కార్యదర్శిగా రాపోలు విరమోహన్, ఉపాధ్యక్షుడుగా కటకం వెంకటేశం, కార్యదర్శిగా నల్ల అశోక్, సహాయ కార్యదర్శిగా చెన్న నరసింగరావు లున్ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ యాదవ్

భువనగిరి టౌన్, జూన్ 28(తీన్మార్ న్యూస్):

పట్టణంలోని స్థానిక ఎల్లమ్మ గుడి ఆవరణంలో ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామానికి చెందిన మేకల బాలకృష్ణ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి గ్రామస్తులు తుర్కపల్లి మండల ప్రజలు మిత్రులు, శ్రేయోభిలాషులు అభిమానులు యాదవ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు ఇచ్చినందుకు జిల్లా కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు యాదవుల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తారని తెలిపారు.

దేశాన్ని కాపాడిన ముద్దుబిడ్డ పివి

- జయంతి సందర్భంగా స్మరించకున్న కెసిఆర్
- శాసనమండలిలో ఘనంగా జయంతి వేడుకలు

హైదరాబాద్,జూన్28(తీన్మార్ న్యూస్) :

క్లిష్ట సమయంలో దేశాన్ని కాపాడిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నాడు పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలే నేడు దేశ ప్రజల అనుభవంలోకి వచ్చాయని చెప్పారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 102వ జయంతి సందర్భంగా ఆయన సేవలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. పలు సంస్కరణలతో భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడారని తెలిపారు. పీవీ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ఠీవీ.. మన పీవీ అని చెప్పారు. పీవీ స్ఫూర్తితో దేశాభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని సీఎం కేసీఆర్ అన్నారు. పీవీ నరసింహారావు) ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల అభివృద్ధి ఫలాలు మనం అనుభవిస్తున్నామని ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ వాణిదేవి అన్నారు. పీవీ జయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో ఉన్న శాసన మండలిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, పీవీ కుమార్తె ఎమ్మెల్సీ వాణిదేవి, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ మాట్లాడుతూ.. దేశంలో అనేక సంస్కరణలు తెచ్చిన గొప్ప నేత పీవీ నరసింహారావు అన్నారు. ఆయన ఆలోచనా విధానంతో దేశానికి మార్గం చూపారని చెప్పారు. పీవీకి కాంగ్రెస్ పార్టీ తగిన గౌరవం ఇవ్వలేదని ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అన్నారు. సీఎం కేసీఆర్ పీవీ సేవలను గౌరవించారని చెప్పారు.

సర్వేంద్రియానాం నయనం ప్రధానం

- కంటిచూపుకు ఢోకా రాకుండా కంటి పరీక్షలు
- సరోజినీ ఆస్పత్రిలో ఫ్యాకో మెషిన్లు ప్రారంభించిన మంత్రులు

హైదరాబాద్,జూన్28(తీన్మార్ న్యూస్) :

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు.. అంతటి ముఖ్యమైన కళ్లు సరిగ్గా కనిపించకపోవడం వల్ల ఎంతో మంది ఇబ్బంది పడుతుంటారని మంత్రి హరీశ్ రావు అన్నారు. కెసిఆర్ ఆదేశాలతో కంటి సమస్యలు లేకుండా, రాకుండా కంటివెలుగు పథకాన్నిచేపట్టామని అన్నారు. స్కూల్‌కు వెళ్లే విద్యార్థి నుంచి, పండుముసలి వరకు కంటి సమస్యలతో బాధపడుతుంటారని చెప్పారు. చిన్న సమస్యే కదా అని వదిలేస్తూ.. కాలం గడుపుతుంటారని, చివరకు అది పెద్ద సమస్యకు దారి తీస్తుంద న్నారు. దీన్ని దృష్టిలోఉంచుకొని సీఎం కేసీఆర్ కంటివెలుగుఅనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, విజయవంతంగా అమలు చేశారని వెల్లడించారు. హైదరాబాద్‌లోని సరోజినీదేవి కంటి దవాఖానలో ఫ్యాకో మెషీన్లను మంత్రి మహమూద్ అలీతో కలిసి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కాటరాక్ట్ సర్జరీల నిర్వహణలో ఈ అత్యాధునిక యంత్రాలు ఎంతో సహాయం చేస్తాయని తెలిపారు. అల్ట్రాసౌండ్ పరిజ్ఞానంతో పనిచేసే వీటి ద్వారా సర్జరీలు సులభంగా, వేగంగా చేసేందుకు అవకాశం లభిస్తుందని, సర్జరీ తర్వాత రోగులు కూడా తొందరగా కోలుకుంటారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12 ఫ్యాకో యంత్రాలను ఏర్పాటు చేశామని, వీటన్నింటినీ ఇప్పుడు ఒకేసారి ప్రారంభించుకున్నామని వెల్లడించారు. సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో కూడా రెండు మెషిన్లు ఏర్పాటు చేశామన్నారు. మలక్‌పేట ఏరియా ఆస్పత్రిలో, మహబూబ్‌గర్, వరంగల్, నిజామాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, కరీంనగర్, వికారాబాద్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలో ఒక్కో యంత్రం అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఒక్కో ఫ్యాకో యంత్రం ఖరీదు రూ.28.85 లక్షలు అనీ, మొత్తంగా 12 యంత్రాలకు కలిపి ప్రభుత్వం రూ.3.46 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. ప్రైవేటులో రూ.30 నుంచి రూ.40 వేలు అయ్యే సర్జరీ పేదలకు ఉచితంగా అందనుంది. సర్జరీ నిర్వహించడానికి వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాం. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి సమస్యలు గుర్తించిన వారికి ఈ ఫ్యాకో మిషన్ల ద్వారా అవసరమైన చికిత్స అందనుంది. అంధత్వ రహిత తెలంగాణ సాధన కోసం ప్రారంభించిన కంటి వెలుగు.. రెండు దఫాల్లో విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఎవరూ అడగకముందే, ఇంటి పెద్దకొడుకుగా ఆలోచించిన కేసీఆర్ ప్రజల కంటి సమస్యలను దూరం చేసేందుకు ఈగొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. 'గ్రామాలకు వైద్య సిబ్బంది వచ్చి.. ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అద్దాలు అందించే కార్యక్రమం ప్రపంచంలో తెలంగాణలో మినహా మరెక్కడా లేదు. 100 పని దినాల్లో కోటి 62 లక్షల మందికి కంటి పరీక్షలు చేశారు. ఇందులో దృష్టి లోపంఉన్న 40.59 లక్షల మందికి అంటే 25.1 శాతం మందికి అద్దాలు పంపిణీ చేశారు. అందులో 22.51 లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు అందించాం. 18.08 లక్షల ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కూడా ఉచితంగా పంపిణీ చేశాం. ఇంత పెద్ద మొత్తంలో కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, మందులు పంపిణీ చేసిన ఘనత బీఆర్ఎస్‌కుకు తప్ప ప్రపంచంలో మరే ప్రభుత్వానికి లేదు. కంటి పరీక్షల్లో తమది ఆల్ టైం రికార్డ్' అని మంత్రి హరీశ్ రావు చెప్పారు.

గూడ్సుకు తప్పిన ప్రమాదం

మహబూబాబాద్,జూన్28(తీన్మార్ న్యూస్) :

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం సమీపంలో గూడ్స్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. కేసముద్రం-ఇంటికన్నె రైల్వే స్టేషన్‌ల మధ్య విజయవాడ నుంచి కాజీపేట వెళ్తున్న గూడ్సు రైలు లింకు తెగిపోయింది. దీంతో గూడ్స్ గార్డ్ బోగీతోపాటు మరో బోగీని వదిలి ఇంజిన్ వెళ్లిపోయింది.అయితే అప్రమత్తమైన గార్డ్.. వెంటనే లోకో పైలట్‌కుసమాచారం అందించాడు. దీంతో కిలోమీటరు దూరం వెళ్లిన తర్వాత లోకోపైలట్ రైలును ఆపేశాడు. మళ్లీ వెనక్కి వచ్చి విడిపోయిన బోగీలతో లింకు తగిలించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ నెల 2న ఒడిశాలోని బహనాగ బజార్ రైల్వే స్టేషన్‌లో మూడు రైళ్ల ఢీకొన్న తర్వాత వరుసగా ప్రమాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే.

ఘనంగా జశ్వంత్ జన్మదిన వేడుకలు

రాజాపేట, జూన్ 28(తీన్మార్ న్యూస్):

రాజాపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోగుల జశ్వంత్ జన్మదిన వేడుకలు మండల బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, సట్టు తిరుమలేష్, మోత్కుపల్లి ప్రవీణ్, సంధిలా భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, పాండవుల భాను ప్రకాష్ గౌడ్, ఆడెపు శ్రీశైలం, గుర్రం నరసింహులు, రేగు సిద్ధులు, ఎర్ర గోగుల రాజు, గజ్జల రాజు, తదితరులు పాల్గొన్నారు.

నదిలో బోల్తాపడ్డ పెళ్లిబృందం ట్రక్కు

- ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురు దుర్మరణం

భోపాల్,జూన్28(తీన్మార్ న్యూస్) :

మధ్యప్రదేశ్ లోని దతియా జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కు నదిలో బోల్తాపడింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 24 మంది గాయపడ్డారు. అయితే ఘటన జరిగిన తర్వాత కొందరు చిన్నారులు కనిపించకుండా పోయినట్లు పోలీసులు తెలిపారు. గత రాత్రి పెళ్లి బృందంతో వెళ్తున్న వాహనం బహరా గ్రామం వద్ద అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న నదిలోకి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 65 ఏళ్ల మహిళ, 18 ఏళ్ల వ్యక్తి సహా రెండు, మూడేళ్ల వయసు గల ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరో 24 మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన తర్వాత కొందరు చిన్నారులు కనిపించకుండా పోయారు. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి' అని మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా తెలిపారు. కాగా బాధితులంతా గ్వాలియర్ లోని బిల్హేటి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. వారు తమ కుమార్తె వివాహం కోసం తికమ్‌ఘర్ కు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

కూలిన అండర్ బ్రిడ్జి రీలింగ్ రాడ్

- తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం

బెంగళూరు,జూన్28(తీన్మార్ న్యూస్) :

కర్ణాటక రాష్ట్రం హుబ్బలిలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద ఏర్పాటు చేసిన ఓ ఐరన్ రాడ్ ఒక్కసారిగా రద్దీ రోడ్డుపై కూలింది. అదే సమయంలో

అటుగా వెళ్తున్న వాహనాలు త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాయి. రైల్వే బ్రిడ్జి ముందు ఈ పిల్లర్ ను అధికారులు ఏర్పాటు చేశారు. బ్రిడ్జి కింది నుంచి వెళ్లే వాహనాల ఎత్తును హెచ్చరిస్తూ దీన్ని ఏర్పాటు చేశారు. ఆ ఐరన్ పిల్లర్ ఉన్నట్టుండి ఒక్కసారిగా కుప్పకూలింది. పిల్లర్ కూలేందుకు కొద్ది క్షణాల ముందు ఓ వాటర్ ట్యాంకర్ అక్కడి నుంచి వెళ్లింది. కొన్ని బైక్ లు, బస్సు అటువైపే వెళుతున్నాయి. ఇంతలో పిల్లర్ కూలిపోతుండటాన్ని గమనించిన వాహనదారులు ఒక్కసారిగా రోడ్డుపై ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒక్క క్షణం అటూ ఇటూగా అయినా వాహనదారుల ప్రాణాలు గాల్లో కలిసిపోయేవి. ఇటీవలే పలు వాహనాలు ఈ ఐరన్ పిల్లర్‌ను ఢీ కొట్టడంతో అది బలహీనపడిందని రైల్వే అధికారులు తెలిపారు. దీంతోపాటు నిత్యం రద్దీగా ఉండే ఆ రోడ్డు వాహనాల రాకపోకల సందర్భంగా వైబ్రేషన్ కు పిల్లర్ మరింత బలహీనంగా మారినట్లు చెప్పారు. ఈ ఘటనలో ప్రాణనష్టం ఏమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

దేశవ్యాప్తంగా భారీవర్షాలు

- ఉత్తరాదిలో అతి భారీ వర్షాలకు ఛాన్స్
- భారత వాతావరణ శాఖ ఐఎండి వెల్లడి

న్యూఢిల్లీ,జూన్28(తీన్మార్ న్యూస్) :

రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గోవా, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రాబోయే ఐదు రోజుల్లో పశ్చిమ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. జులై 5వ తేదీ వరకూ ఉత్తరాఖండ్ వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. డెహ్రాడూన్ తోపాటు ఉత్తరాఖండ్ లోని కొండ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొన్ని రోజులపాటు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను అమర్ నాథ్ యాత్ర మార్గంలో, సున్నితమైన ప్రాంతాల్లో మోహరించినట్లు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) వి.మురుగేషణ్ తెలిపారు. మరోవైపు ఇప్పటికే ఆ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ఎనిమిది జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. రానున్న ఐదు రోజుల్లో ఆ రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గోవా పనాజీ, మహారాష్ట్రకు కూడా ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. ముంబై, థానే జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో పాల్ఘర్, రాయ్ గఢ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ముంబైలోని పలు ప్రాంతాల్లో బుధవారం భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

నవ్యకు మద్దతుగా అత్త, ఆడపడచు

- ఎమ్మెల్యేపై చర్యకు డిమాండ్

వరంగల్,జూన్28(తీన్మార్ న్యూస్) :

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్య , జానకిపురం సర్పంచ్ నవ్య ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సర్పంచ్ నవ్యకు మద్దతుగా ఆమె అత్త, ఆడపడుచు నిలవడం ఆసక్తికరంగా మారింది. నవ్య అత్త, ఆడపడుచు ఎమ్మెల్యే రాజయ్యతో తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని తెలిపారు. తన కోడలు ఏ తప్పు చేయలేదన్నారు. తన కోడలినే ఎమ్మెల్యే రాజయ్య, ఆయన అనుచరులు వేధిస్తున్నారని నవ్య అత్త తెలిపారు. తన కోడలు, కొడుకు గ్రామ అభివృద్ధి కోసం ఒంటిపై బంగారం సహా, పొలం కూడా అమ్మారని నవ్య అత్త తెలిపారు. గ్రామానికి నిధులు ఇవ్వకుండా ఎమ్మెల్యే వేధించారన్నారు. విధిలేని పరిస్థితుల్లోనే తన కోడలు రోడ్డుపైకి వచ్చిందన్నారు. ఎమ్మెల్యే రాజయ్య వేధింపులపై కేసీఆర్, కేటీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదని నవ్య అత్త ఫైర్ అయ్యారు. తన ఆత్మగౌరవాన్ని చంపుకుని ఓ మహిళా సర్పంచ్ బయటకు వచ్చిందంటే ఎవరూ స్పందించరా అని నిలదీశారు. నిజానిజాలు తెలుసుకోవాలని.. తమ ఆరోపణల్లో వాస్తవాలు లేకుంటే తమను శిక్షించాలని నవ్య ఆడపడుచు అన్నారు. ఎమ్మెల్యే మనుషులు తమ కుటుంబంలో చిచ్చు పెట్టారన్నారు. కేసీఆర్, కేటీఆర్ తమకు న్యాయం చేయాలని నవ్య ఆడపడుచుకోరారు.

మేయర్, ఎమ్మెల్యే మధ్య రాజీ

- రంగంలోకి దిగిన ఎంపి అయోధ్యరామిరెడ్డి
- సమస్యలున్న ప్రాంతాల్లో నేతల పర్యటన
- పనులు జరిగితే సంతోషమే అన్న ముస్తాఫా

గుంటూరు,జూన్28(తీన్మార్ న్యూస్) :

జిల్లా తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా , మేయర్ కావటి మనోహర్ నాయుడు మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో వీరి మధ్య విభేదాలను పరిష్కరించేందుకు ఎంపీ అయోధ్య రామిరెడ్డి రంగంలోకి దిగారు. తాను చెప్పిన పనులు నగరపాలక సంస్థ అధికారులు చేయటం లేదని ఎమ్మెల్యే అసంతృప్తితో ఉన్నారు. పనులు కాకుండా కొందరు కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపణలు గుప్పించారు. నియోజకవర్గంలో తనకు తెలియకుండా పనులు చేస్తున్నారని ముస్తఫా వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ఎంపీ... ఇద్దరు నేతలను వెంట పెట్టుకుని నగరంలో సమస్యలు నెలకొన్న ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మేయర్,ఎమ్మెల్యే, అధికారులతో కలిసి ఎంపీ అయోధ్య రామిరెడ్డి సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకపోవడం వల్లే సమస్య వచ్చిందని ఎంపీ అభిప్రాయపడ్డారు. ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ సమస్యలు పరిష్కరించాలని ఇరువురు నేతలకు ఎంపీ అయోధ్య రామిరెడ్డి సూచనలు చేశారు. కార్పోరేషన్‌లో సమావేశం ముగిసిన అనంతరం నేతలు మీడియాతో మాట్లాడారు. మేయర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ.. బీఆర్ స్టేడియం అభివృద్ధిపై చర్చించామని.. నందివెలుగు రోడ్డులో రైల్వే వంతెన పనులపై ఎమ్మెల్యే కొన్ని సూచనలు చేశారని తెలిపారు. పీకల వాగు అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. అభివృద్ధి కూడా అన్ని ప్రాంతాల్లో వేగవంతం చేయాలని ఎంపీ సూచించినట్లు చెప్పారు. ఎంపీ సూచనలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. నగరంలోని రైల్వే వంతెనలు పూర్తి చేయడంపై కూడా చర్చించామన్నారు. ఎంపీ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ... తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు గురించి ఎమ్మెల్యే ముస్తఫా అడగటం జరిగిందని.. వాటిపై కూడా సమీక్షించామన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేయాలని చెప్పామని తెలిపారు. పార్టీలో నేతలందరూ పేద ప్రజల కోసం పని చేస్తున్నారని.. నేతల మధ్య అభిప్రాయ బేధాలు లేవని స్పష్టం చేశారు. ఎవరి పరిధిలో వాళ్ళు అభివృద్ధి చేయాలన్న తపనతో ఉన్నారన్నారు. అందరూ కలిసే ఉన్నామని వెల్లడించారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ.. నేతల మధ్య విబేధాలు ఏమీ లేవన్నారు. టూ టౌన్ మురుగు అంతా వన్ టౌన్ నుంచి వెళ్తుందన్నారు. ఎంపీ అయోధ్య రామిరెడ్డి అండగా ఉంటామని చెప్పారన్నారు. పనులు జరుగుతాయని భావిస్తున్నానని.. తనకు కావాల్సింది అభివృద్ధి అని చెప్పుకొచ్చారు.

రామకుప్పంలో హైటెన్షన్

- పోలీస్ స్టేషన్ ముందు టిడిపి ధర్నా

చిత్తూరు,జూన్28(తీన్మార్ న్యూస్) :

జిల్లాలోని రామకుప్పంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కులం పేరుతో మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను దూషించిన రామకుప్పం ఎస్సై కృష్ణయ్యపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఎదుట మహాధర్నాకు టీడీపీ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి తెలుగుదేశం శ్రేణులు పోలీస్‌స్టేషన్ వద్దకు భారీగా చేరుకున్నారు. టీడీపీ మహాధర్నా పిలుపు నేపథ్యంలో భారీగా పోలీసులు మోహరించారు. రామకుప్పం మండలం ఉంచినానిపల్లి మాజీ సర్పంచ్ మహాదేవి జయశంకర్ దంపతులపై ఎస్సై కులం పేరుతో దూషించారంటూ బాధితులు కుప్పంలో జడ్జికి ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టు ఆవరణంలోనే మరింతగా రెచ్చిపోయిన ఎస్సై కృష్ణయ్య బూతు పురాణంతో విరుచుకుపడ్డారంటూ బాధితులు ఆరోపించారు. ఎస్సై కృష్ణయ్య నుంచి తమకు ప్రాణహాని ఉందంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు.

ఉమ్మడి పౌరస్మృతిపై విపక్షాల విమర్శలు

న్యూఢిల్లీ,జూన్28(తీన్మార్ న్యూస్) :

దేశంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలని, కానీ ప్రతిపక్షాలు దాన్ని అడ్డుకుంటున్నట్లు ప్రధాని మోదీ ఆరోపించచారు. ఈ మేరకు భోపాల్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు తప్పుపడుతున్నాయి. ఇది దేశ బహుళత్వం, వైవిధ్యాన్ని దెబ్బతీయడమే అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రధాని మోదీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నట్లు కాంగ్రెస్, డీఎంకే, ఏఐఎంఐఎం పార్టీలు ఆరోపించాయి.

వరుణ్ తేజ్ సినిమా విడుదలపై స్పష్టత

- అనుకున్నట్లుగానే ఆగస్ట్25న విడుదలకు సన్నాహాలు

మెగాహీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం నటిస్తున్న చిత్రం గాండివధారి అర్జున విడుదల విషయంలో గతంలో ప్రకటించినట్లుగానే ఆగస్టు 25న సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. అగస్టు లో మెగాస్టార్ చిరంజీవి సినిమా విడుదలవుతున్న కారణంగా ఆసల్యం అవుతుందన్న ప్రచారం సాగింది. చిరు మూవీ ఉన్న కారణంగా ఆగస్టు లో వరుణ్ సినిమా రావడం అనుమానమే అన్నట్లుగా పుకార్లు షికార్లు చేశాయి. అంతే కాకుండా గాండివధారి అర్జున సినిమా షూటింగ్ ఇంకా పూర్తికాలేదని కూడా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో సినిమా ఆగస్టు లో విడుదల అవ్వడం సాధ్యం కాకపోవచ్చు అనే వార్తలు వచ్చాయి.వాటన్నింటిని కొట్టి పారేస్తూ వరుణ్ తేజ్ ఎట్టిపరిస్థితుల్లో ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లుగా మరోసారి క్లారిటీ ఇచ్చారు. చిత్ర యూనిట్ సభ్యులు ఈ పోస్టర్ ను విడుదల చేయడం ద్వారా సినిమా ఆగస్టులోనే వస్తుందని స్పష్టతను ఇచ్చారు. అంతేకాకుండా సినిమా షూటింగ్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయని కూడా పేర్కొన్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న గాండివధారి అర్జున సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు మెల్లగా షురూ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మిక్కీ జే మేయర్ సంగీతాన్ని సమకూర్చుతుండగా ఈ సినిమాకు ప్రవీణ్ సత్తార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్ గా ఉత్తరాది ముద్దుగుమ్మ సాక్షి వైద్య నటిస్తున్న విషయం తెల్సిందే.

సినిమాల్లో సీక్వెల్ ముచ్చట

- దేవర కూడా పార్ట్-2 ఉంటుందటూ ప్రచారం

ఈమధ్య కాలంలో పాన్ ఇండియా రేంజ్ లో ప్లాన్ చేస్తున్న సినిమాలన్నీ సినిమా మొదలు పెట్టే టైంలో కథ మొదలు చివర ఒక భాగం లోనే అనుకుంటున్నా సినిమా షూటింగ్ చేస్తున్న టైంలో హీరో పాత్ర అనుకున్న దాని కన్నా ఎక్కువగా వస్తే సడెన్ గా ప్లాన్ మార్చేసి సినిమా ఒక పార్ట్ గా కాదు రెండు పార్ట్ లుగా చేద్దాం అనుకుంటున్నారు. బాహుబలి ముందు ఒక సినిమాగా చేయాలని అనుకున్నా మధ్య లోనే ఈ సినిమా రెండు పార్టులుగా రిలీజ్ చేయాలని రాజమౌళి నిర్ణయించారు. బాహుబలి బ్లాక్ బస్టర్ అవడంతో ఆ స్ఫూర్తితో కన్నడలో కెజిఎఫ్‌పై పడింది. ఇక సుకుమార్ కూడా అల్లు అర్జున్‌తో పుష్ప సినిమా కూడా రెండు భాగాలుగా చేశాడు. పుష్ప రాజ్ బాక్సాఫీస్ దగ్గర చేసిన హడావిడి తెలిసిందే. ఇప్పుడు ఇదే దారిలో ఎన్.టి.ఆర్ దేవర కూడా రాబోతున్నాడని టాక్. కొరటాల శివ తారక్ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా సెట్స్ మీద ఉండగానే ఒక్కొక్క అప్డేట్ ఫ్యాన్స్ ని ఎగ్జైట్ అయ్యేలా చేస్తుంది. అందుకే దేవరని కూడా రెండు పార్ట్‌లుగా కొనసాగించేలా ప్లాన్ చేస్తున్నారట. వర సినిమాను కొరటాల శివ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడని తెలుస్తుంది. ఈ సినిమా కోసం తన ఫుల్ ఎఫర్ట్ పెట్టేస్తున్నాడు. ఎన్.టి.ఆర్ కూడా ఆర్.ఆర్.ఆర్ ఈ సినిమా తో మరోసారి తన స్టామినా ఏంటన్నది ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు. నిజంగానే ఎన్.టి.ఆర్ దేవర రెండు పార్ట్ లుగా వస్తుందా తారక్ అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడా లాంటి విషయాల గురించి మిగతా విషయాలు తెలియాల్సి ఉంది.

సత్తా ఉన్న డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్

కోలీవుడ్ సంచలనం లోకేష్ కనగరాజ్ పేరిప్పుడు పాన్ ఇండియాలో ఫేమస్. 'ఖైదీ'..'విక్రమ్' సక్సెస్ లు లొకేష్ గ్రాఫ్ నే మార్చేసాయి. అతనితో ఇండియన్ స్టార్స్ అంతా నటించాలని ఆసక్తి చూపిస్తున్నారు. లొకేష్ ప్రతిభని ప్రశంసిచని హీరో లేడు. అయితే ఇదంతా ఇప్పుడు. ఆరేడేళ్లు క్రితం అతని వైపు ఒక్క స్టార్ కూడా చూడలేదు. అయితే ఆ నాడే లొకేష్ ప్రతిభని మెచ్చి తెలుగు నటుడు సందీప్ కిషన్ అవకాశం ఇచ్చాడు. ఒకప్పుడు లొకేష్ రెండవ సినిమా సందీప్ కిషన్ తో నే చేసాడు. లొకేష్ ట్యాలెంట్ చూసి అప్పుడు సందీప్ అవకాశం ఇచ్చాడు. అదే 'మానగరం'. తెలుగు లో ఈ సినిమా 'నగరం' టైటిల్ తో రిలీజ్ అయింది. కానీ ఇది పెద్ద విజయం సాధించలేదు. అయితే విమర్శకులు మెచ్చిన చిత్రంగా నిలిచింది. 'ఎవరికైనా సాయపడితే మనకి ఇంకొకరు సాయం చేస్తారు' అనే సందేశాన్ని సునిశితంగా చెబుతుంది 'నగరం'. ఎవరి జీవితాలతో వాళ్లు బిజీగా వుండే మహా నగరంలో ఎవరికి ఎవరు ఏమీ కాని ఓ నలుగురి కథ. యితే ఈ కథలన్నీ వారి ప్రమేయం లేకుండానే ముడి పడతాయి.సమాంతరంగా సాగే నలుగురి కథలు ఒకచోటికి ఎలా చేరతాయి? ఎలాగ ముగుస్తాయి? అన్నది ఈ చిత్రం ఇతివృత్తం. 'యువస'.. 'వేదం' తదితర చిత్రాల్లో చూసిన తరహా కథనమే కానీ ఇది చెన్నయ్ క్రైమ్ వరల్డ్ నేపథ్యంలో సాగుతుంది. కథనం కొత్తగా సాగుతుంది. ప్రధానంగా 'నగరం' మంచి- చెడు మధ్య జరిగే పోరాటం. అంతిమంగా చెడుపై మంచి ఎలా విజయం సాధించిందనే సగటు థియరీనే ఫాలో అవుతుంది నగరం. ఈజానర్ లో బిగువైన కథనంతో వచ్చిన తొలి చిత్రమిదే. భిన్నమైన చిత్రాల్ని ఆస్వాదించే వారికి ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుంది. కానీ అప్పటి జనాలకి ఈ సినిమా అంతగా ఎక్కలేదు. దీంతో లొకేష్ పేరు అప్పుడు పెద్దగా ఎవరికీ తెలియలేదు. అటుపై విజయ్ తో 'మాస్టర్' అనే సినిమా చేసి సక్సెస్ అందుకు న్నాడు. దీంతో అతడి పేరు కోలీవుడ్ లో ఫేమస్ అయింది. అటుపై లోకేష్ 'ఖైదీ'..'విక్రమ్' సక్సెస్ లతో మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్ల జాబితాలో చేరిపోయాడు.

నేడు ప్రేక్షకలు ముందుకు వస్తోన్న సామజవరగమన

శ్రీవిష్ణు కథల ఎంపికలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్నాడు. అతని సినిమాలు రొటీన్ కు భిన్నంగా కొత్త ఆలోచనలను కలిగి ఉంటాయి. అందుకే చాలా మంది నుంచి తరచుగా శ్రీవిష్ణు ప్రశంసలు అందుకుంటూ ఉంటాడు. ఇక అతని తాజా మూవీ 'సామజవరగమన' జూన్ 29న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. అయితే సినిమాపై నమ్మకంతో చిత్ర యూనిట్ సబ్యులు ప్రత్యేకంగా కొన్ని ప్రీమియర్ షోలను ప్రదర్శించారు. ముందు ప్రధాన నగరాల్లో ప్రదర్శించగా మంచి రెస్పాన్స్ అందుకుంది. రెబా మోనికా జాన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా దీనిని నిర్మించారు. ఇక ప్రేక్షకులు మీడియా నుండి ఈ సినిమా పర్ఫెక్ట్ టాక్ను అందుకోవడంతో ప్రీమియర్ల ఎ÷-లాన్ సినిమాకు అనుకూలంగా పనిచేసింది. సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులు లీనమవుతున్నారు. ఇక చాలా మంది వారు ఇటీవలి కాలంలో చూసిన అత్యంత వినోదాత్మక చిత్రాలలో ఇది ఒకటని అంటున్నారు. శ్రీవిష్ణు డైలాగ్ డెలివరీ అలాగే కామెడీ సన్నివేశాలకు ఫిదా అవుతున్నారు. మొత్తానికి ఈ సినిమా చూడదగ్గ ట్రీట్ అని అనిపిస్తోంది.ఇక ప్రేక్షకులు నరేష్ వెన్నెల కిషోర్ పాత్రలను కూడా ఇష్టపడ్డారు. ఈ చిత్రం అన్ని ప్రీమియర్ షోల నుండి సానుకూల స్పందనను పొందుతోంది. అక్కడక్కడా కొన్ని చిన్న తరహా ప్లాట్స్ వేరేలా ఉన్నప్పటికీ సినిమా అయితే ఆకర్షణీయమైన ఫన్ తో కొనసాగింది. ఒక ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ అని ఆడియెన్స్ చెబుతున్నారు. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్లో కాస్త డెప్త్ లేకపోయినా ఇంటర్వెల్ పాయింట్లో వచ్చే ట్విస్ట్ హౌస్ని షేక్ చేసేలా ఉంది.సినిమాకు ఫైనల్ గా ప్రజల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రతిభావంతులైన హీరో శ్రీవిష్ణుకి ఇది చాలా మంచి పునరాగమనం అని చెబుతున్నారు. ఈ సినిమాకు భాను బోగవరపు కథను అందించగా నందు సవిరిగాన సంభాషణలు రాశారు.ఈ చిత్రానికి దర్శకత్వం వహించడమే కాకుండారామ్ అబ్బరాజు స్క్రీన్ ప్లే కూడా రాశారు.ఛోటా కె ప్రసాద్ ఎడిటర్ బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.గోపీ సుందర్ సంగీతం అందించారు. ఈ చిత్రంలో శ్రీ విష్ణు రెబా మోనికా జాన్ నరేష్ సుదర్శన్ శ్రీకాంత్ అయ్యంగార్ వెన్నెల కిషోర్ రఘుబాబు రాజీవ్ కనకాల దేవి ప్రసాద్ ప్రియ తదితరులు నటిస్తున్నారు.

ప్రచారం బాగా చేస్తే ప్రాజెక్ట్ ఐ క్లిక్ అవుతుంది

సినిమా తీస్తున్న విధానం బాగుందన్న తమ్మారెడ్డి

బాహుబలితో రాజమౌళి అక్షరాల 500కోట్ల ఫిగర్‌ను చూపించాడు. దీన్ని కొట్టే సినిమా మళ్లీ బాహుబలి-2 అవుతుంది తప్ప మరో సినిమా కాదు అనుకున్నాం. అనుకున్నట్లుగానే బాహుబలి-2 ఈ రికార్డును బద్దలు కొట్టింది. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా మూడు రెట్ల కలెక్షన్‌లు కొల్లగొట్టి తెలుగు సినిమాను జాతీయ స్థాయిలో నిలబెట్టింది. ఆ తర్వాత ఆర్ఆర్ఆర్ బాహుబలి-2 కలెక్షన్లను ఈజీగా కొల్లగొడుతుందని అందరూ భావించారు. కానీ అది జరుగలేదు. అదీ కాకుండా దాని దరిదాపుల్లోకి కూడా ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. టాలీవుడ్ అనే కాదు బాలీవుడ్ సైతం ఇప్పటివరకు ఈ సినిమాను రికార్డును కొట్టలేక పోయింది. అయితే దంగల్ బాహుబలి-2ని మించి కలెక్ట్ చేసింది కానీ.. మన దేశంతో పోల్చితే పక్క దేశాల్లో దంగల్‌కు బాగా రీచ్ వచ్చింది. దాంతో ఇప్పటికీ ఇండియాలో ఎక్కువ కలెక్షన్‌లు సాధించిన సినిమాగా బాహుబలి-2 మాత్రమే ఉంది. అయితే ఇప్పుడు ఆ కలెక్షన్‌లు బీట్ చేసే దమ్ము ప్రాజెక్ట్-ఐ సినిమాకు ఉందని అంటున్నాయి టాలీవుడ్ సినీ వర్గాలు. అంతేకాకుండా ఈ సినిమా తొలిరోజే 500కోట్లు కలెక్షన్లను సాధిస్తుందని సీనియర్ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తాజాగా వెల్లడించాడు. ఇటీవల రెండు సార్లు తాను 'ప్రాజెక్ట్ ఐ' సెట్స్‌కి వెళ్లానని.. వాళ్తు తీస్తున్న విధానం బాగుందని, సరైన పద్ధతిలో ప్రచారం చేస్తే ఈ సినిమా గ్లోబల్ స్థాయిలో టాప్-50 సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందని తమ్మారెడ్డి తెలిపాడు. అది వైజయంతీ మూవీస్ ప్రచార కార్యక్రమాల మీద ఆధారపడి ఉంటుందన్నారు. సరైన పద్ధతిలో ప్రమోట్ చేస్తే తొలి రోజు ఈ సినిమా రూ.500 నుంచి రూ.600 కోట్లు వసూలు చేసే అవకాశం ఉందని అన్నారు.సినిమా బాగుంటే కచ్చితంగా హాలీవుడ్ టాప్ సినిమాల జాబితాలో నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాజెక్ట్-ఐ సినిమాపై ప్రేక్షకుల్లో తిరుగులేని అంచనాలు నెలకొన్నాయి. అమితాబ్, కమల్ హాసన్, దీపికా, దిశా పటానీ ఇలా స్టార్ కాస్టింగ్ ఉండటంతో అంతర్జాతీయ స్థాయిలో ఈ సినిమాపై అంచనాలున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ముందుగా ఈ సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించినా.. బ్యాలెన్స్ వర్క్ చాలా ఉండటంతో సమ్మర్‌కు పోస్ట్ పోన్ అయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికి ఇలాంటి సినిమా కోసం ఎంత కాలమైన ఆగొచ్చు. అందరు చెబుతున్న బట్టి దాన్ని చూస్తే ఈ సినిమాను ఏ మాత్రం పాజిటీవ్ టాక్ వచ్చిన హాలీవుడ్ సినిమాల కలెక్షన్‌లను తలదన్నే రీతిలో కోట్లు కొల్లగొడుతుందనడంలో అతిశయోక్తి లేదు.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM